# సునీతాలక్ష్మారెడ్డికి బీఫామ్ అందజేసిన సీఎం కేసీఆర్



నర్సాపూర్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, అక్టోబర్ 25: నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా వాకిటి సునీతాలక్ష్మారెడ్డికి బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ బుధవారం బీఫామ్‌ను అందజేశారు. నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డితో కలిసి ఆమె సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్నారు. ప్రస్తుతం నర్సాపూర్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న మదన్‌రెడ్డికి మంచి స్థానం ఇచ్చే అవకాశమున్నది. ఈ మేరకు ఏకగ్రీవంగా బీఆర్ఎస్ కీలక సభ్యులు తీసుకున్న నిర్ణయంపై సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారని తెలిసింది. పార్టీ ఆలోచనలను గౌరవించి నర్సాపూర్ ఎన్నికలను తన భుజస్కంధాల మీద వేసుకొని సునీతాలక్ష్మారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత తీసుకున్నందుకు సీఎం కేసీఆర్ సంతోషం వ్యక్తం చేశారని తెలిసింది. మెదక్ జిల్లాలో అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా కేవలం నర్సాపూర్‌లోనే కాకుండా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మదన్‌రెడ్డి పాపులర్ లీడర్, వివాదరహితుడు, సౌమ్యుడుగా పేరుతెచ్చుకున్న మదన్‌రెడ్డి సేవలను పార్టీ మరింత గొప్పగా వినియోగించుకోవలసి ఉంటుందని, చిన్నచిన్న సర్దుబాట్లు చేసుకుంటూ కీలక సమయంలో ఐక్యంగా ముందుకు పోవడం ద్వారా మదన్‌రెడ్డి పార్టీ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేశారని సీఎం కేసీఆర్ మదన్‌రెడ్డికి ధన్యవాదాలు, అభినందనలు సీఎం కేసీఆర్ తెలిపాడని సమాచారం. వీరితో పాటు ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఉన్నారు.

## నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి బయోడేటా..

వాకిటి సునీతాలక్ష్మారెడ్డి సికింద్రాబాద్‌లో 05-04-1968న జన్మించారు. దివంగత శివంపేట్ మాజీ జడ్పీటీసీ వాకిటి లక్ష్మారెడ్డి ఆమె భర్త. శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి ఇద్దరు కుమారులు ఉన్నారు. హైదరాబాద్‌లోని ఎస్‌టీ ఆంథోనీ పాఠశాలలో పదో తరగతి, వనిత మహా విద్యాలయంలో ఇంటర్మీడియట్, బీఎస్సీ పూర్తి చేశారు. మొదటిసారిగా తన భర్త మరణానంతరం 1999లో నర్సాపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి రాజకీయ రంగప్రవేశం చేశారు. 1999, 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. 2000 నుంచి 2002 వరకు మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా విధులు నిర్వర్తించారు. 2002 నుంచి 2004 వరకు మెదక్ జిల్లా కాంగ్రెస్ కన్వీనర్‌గా విధులు చేపట్టారు. 2009లో మైనర్ ఇరిగేషన్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2010-2014లో కూడా స్టేట్ క్యాబినెట్ ఐకేపీ, పింఛన్, డబ్ల్యూడీ అండ్ సీడీ, డిసబుల్ వెల్ఫేర్ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 13,000 ఓట్ల తేడాతో పరాజయం పొందారు. 2014లో మెదక్ ఎంపీ ఉప ఎన్నికల్లో పోటీ చేసి పరాజయం పొందారు. 2014లో మెదక్ డీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. ఏప్రిల్ 3, 2019లో టీఆర్ఎస్‌లో చేరారు. డిసెంబర్ 27, 2019లో సీఎం కేసీఆర్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగించాగా ప్రస్తుతం కొనసాగుతున్నారు.


# గూడెం మహిపాల్‌రెడ్డి గెలుపు ఖాయం

- శాసన మండలి ప్రొటెం మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ వైస్ ఎంపీపీ




సమావేశంలో మాట్లాడుతున్న శాసనమండలి ప్రొటెం మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 25: పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన జిన్నారం వైస్ ఎంపీపీ గంగు రమేశ్, ఖాజీపల్లి ఎంపీటీసీ ఆకుల భార్గవ్, బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ ఓం ప్రకాశ్ వారి అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎమ్మార్ కన్వెన్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, శాసనమండలి ప్రొటెం మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పదేండ్లలో బీఆర్ఎస్ పాలనతో తెలంగాణ రాష్ట్రం అగ్రరాష్ట్రంగా మారిందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసిన ప్రతిపక్ష పార్టీల నేతలే కొనియాడుతున్నారన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి సముచితంగా గౌరవిస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. అనంతరం శాసన మండలి ప్రొటెం మాజీ చైర్మన్ మాట్లాడుతూ పటాన్‌చెరులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి గెలుపుఖామన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి బాగోగులు చూసే ఎమ్మెల్యే మరోమారు గెలవడం ఖాయమన్నారు. పార్టీలకతీతంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ అన్నారు. ప్రజల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. ప్రజలు బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారు కాజిపల్లి వార్డు సభ్యురాలు ఆకుల ముత్యాలమ్మ, ఊట్ల మాజీ వార్డు సభ్యులు భిక్షపతి, ప్రవీణ్‌చారి, రాంప్రకాశ్, గంగు సత్యనారాయణ , గంగు వెంకటేశ్, అబ్దుల్ హఫీజ్, లక్ష్మమ్మ, జగదాంబ, బాబు, కుమార్, రాము, శ్రీను, సాయి, మహేశ్, గణేశ్, జితేందర్‌తో పాటు రెండు వందల మంది బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, జడ్పీటీసీలు సుప్రజావెంకట్‌రెడ్డి, కుమార్‌గౌడ్, గూడెం యాదమ్మ, కార్పొరేటర్లు పుష్పానగేశ్‌యాదవ్, మెట్టు కుమార్‌యాదవ్, సింధూఆదర్శ్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, వెంకటేశ్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ అంజయ్యయాదవ్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ జిన్నారం మండలాధ్యక్షుడు రాజేశ్, బాల్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు యూనుస్, మెరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లోకి చేరుతున్న కాంగ్రెస్ నాయకులను ఆహ్వానిస్తున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రొటెం మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ తదితరులు

# మీరే నా బలం.. నా బలగం




బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్, సంగారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్

కొండాపూర్, అక్టోబర్ 25: ప్రజలే నాబలం.. నా బలగం అని తెలంగాణ చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్, సంగారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. బుధవారం కొండాపూర్ మండలంలోని మల్కాపూర్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు గజ్జల రాజాగౌడ్, ఆయాకట్టు మాజీ చైర్మన్ ఆకుల దేవేందర్, మాజీ ఉపసర్పంచ్ కందుకూరి రాములు, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు శంశోద్దీన్‌తో పాటు సుమారు 200 మంది నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ మీ బిడ్డనై వస్తున్న నన్ను ఈ సారి ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించుకుని కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు సంగారెడ్డి నియోజకవర్గానికి కోట్ల రూపాయలను అందించిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌కు చింతా ప్రభాకర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మల్కాపూర్ నుంచి మహితాబ్‌ఖాన్ గూడ వరకు బీటీ రోడ్డు వేయించామని, మల్కాపూర్ చౌరస్తాలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి చొరవతో అండర్ పాసింగ్ బ్రిడ్జి ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉండి సేవ చేసేందుకు తనను గెలిపించాలని కోరారు.

### ఎమ్మెల్యే జగ్గారెడ్డిది అంతా మోసం..

**- టీఎస్ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్**

సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డిది అంతా మోసపూరిత రాజకీయం ఉంటుందని టీఎస్ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ సూచించారు. కొండాపూర్ మండలంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజల అవసరానికి బీఆర్ఎస్‌లోని నాయకులు చేరడం చాలా సంతోషకరమన్నారు. తెలంగాణలో ఉద్యమాలకు ఊపిరి పోసిన ఉమ్మడి మెదక్ జిల్లా అని కొనియాడారు. అలాంటి సంగారెడ్డిలో ఈసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. అందుకు సీఎం కేసీఆర్ బలపరిచిన వ్యక్తి చింతా ప్రభాకర్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు.

### చింతా ప్రభాకర్ ప్రజల మనిషి...

**- శాసన మండలి ప్రొటెం మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి**

సంగారెడ్డి నియోజక వర్గంలో చింతా ప్రభాకర్ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే మనిషి అని, ఇలాంటి వ్యక్తిని సంగారెడ్డి ప్రజలు గుండెల్లో పెట్టుకుని గెలిపించాలని సూచించారు. సంగారెడ్డిలోని ప్రతి కార్యకర్త కసిగా పని చేసి రానున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకునే బాధ్యత మల్కాపూర్‌తో పాటు సంగారెడ్డి నాయకులపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యమ్మ, జడ్పీటీసీ పద్మావతీపాండురంగం, వైస్ ఎంపీపీ లక్ష్మీరాంచందర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు రుక్మొద్దీన్, ఎంపీటీసీల శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ చైర్మన్లు పవన్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకం విఠల్, బీఆర్ఎస్ నాయకులు మల్లాగౌడ్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



బీఆర్ఎస్‌లో చేరిన వారితో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ అర్బన్, అక్టోబర్ 25: హవేళీఘనపూర్ మండలం కూచన్‌పల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో నాలుగో వార్డు సభ్యులు ఎల్లవ్వ, ఇర్ల కిషన్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలారి సంజీవులు, అరిక రాములు, రమేశ్, లింగాల అనిల్, సంపత్, మల్లేశం, శ్రీనివాస్‌లతో పాటు 100 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం కూచన్‌పల్లిలో ఇటీవల అనారోగ్యానికి గురైన వార్డు మెంబర్ ఆకుల యాదగిరి తండ్రి వెంకట్, బిల్డింగ్‌పై నుంచి కింద పడిన వడ్ల వెంకట్‌ను ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పరామర్శించి, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, పీఎసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మెదక్ మాజీ జడ్పీటీసీ అంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు మాణిక్యారెడ్డి, కొంపల్లి సుభాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి..

- కార్యకర్తలు సైనికులు పని చేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు



జహీరాబాద్‌లో ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

జహీరాబాద్, అక్టోబర్ 25: బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడుపకూ తీసుకువెళ్లాలని జహీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు కార్యకర్తలకు సూచించారు. బుధవారం జహీరాబాద్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో శేకాపూర్ తండా, గడక్‌తండాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేసి, సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. శాసనసభ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో ప్రజలు ఆశీర్వదించేలా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే శేకాపూర్‌తండాకు చెందిన మాజీ సర్పంచ్ శంకర్, సుభాశ్, వేణుపవార్, కిషన్, సురేశ్, పవర్‌రాథోడ్, మోహన్ రాథోడ్, శ్రీను, విఠల్, నారాయణ, పవార్ చందర్, గణేశ్‌తోపాటు పలువురికి గులాబీ కండువా వేసి పార్టీకిలో ఆహ్వానించారు. గడక్‌తండాకు చెందిన సురేశ్ చౌహాన్, చౌహాన్ దాసు, చౌహాన్ ప్రతాప్, భాస్కర్ చౌహాన్ తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో డీఎస్ఐడీసీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, టెలికం బోర్డు సభ్యులు, నియోజకవర్గ గిరిజన తండాల ఇన్‌చార్జి పవార్ శంకర్‌నాయక్, పార్టీ జహీరాబాద్ మండలాధ్యక్షుడు తట్టు నారాయణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు హీరు రాథోడ్‌తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.